www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 29 మార్చి 2024
5
తిరుపతి



ఏపీ ఆర్ సెట్ దరఖాస్తు గడువు పొడిగింపు

2వేల అపరాధ రుసుంతో 3వరకూ అవకాశం



ప్రజాశక్తి - క్యాంపస్

ఏపీ ఆర్ సెట్ 2023-24 దరఖాస్తు గడువును పొడిగించారు. రూ.2 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 3 వ తేదీ వరకూ అవకాశం కల్పిస్తున్నట్టు ఏపీ ఆర్ సెట్ 2023- 24 కన్వీనర్ ప్రొఫెసర్ బి. దేవప్రసాద రాజు తెలిపారు. రూ 5 వేలు అపరాధ రుసుంతో ఏప్రిల్ 6 వ తేదీ వరకూ దరఖాస్తుకు గడువు ఉందన్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకూ, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ హేమచంద్రారెడ్డి సూచన మేరకు దరఖాస్తు గడువు పొడిగించినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రొఫెసర్ దేవప్రసాద రాజు కోరారు.

అభివృద్ధి నిధుల కేటాయింపులో వివక్ష

తిరుపతి మేయర్ పదవికి గండం

ఇద్దరు వైసిపి కార్పొరేటర్లు రాజీనామా
25 మంది పార్టీ మారేందుకు సిద్ధం..?
తిరుపతి కార్పొరేషన్‌లో 'అసంతృప్తి' పర్వం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

'ఓడలు బండ్లవుతాయి.. బండ్లు ఓడలవుతాయి'.. రాజకీయాలకూ అతీతం కాదు.. తిరుపతి కార్పొరేషన్లో 50 డివిజన్లున్నాయి.. 48 డివిజన్లను వైసిపి కైవసం చేసుకుంది. ఒకటి టిడిపి గెలుచుకుంది. ఏడో డివిజన్ సంబంధించి కోర్టులో కేసు నడుస్తోంది. మేయర్‌గా డాక్టర్ శిరీషను ఎన్నుకున్నారు. అయితే ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఇద్దరు కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేశారు. మరో 25 మంది తమ వార్డుల్లో అభివృద్ధికి నిధులు కేటాయించకుండా, కొంతమందికే కేటాయిస్తుండడంతో కినుక వహించి ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలకు దగ్గరగా ఉంటూ ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు ఓటములు ఎలా ఉంటాయనే అంశంపై 'జంపింగ్స్' ఉండనున్నాయి. కొంతమంది టిడిపి, జనసేన వైపు మొగ్గుచూపుతున్నారు. ఇదేగనుక జరిగితే మేయర్ డాక్టర్ శిరీష పదవికి గండమే. మూడేళ్లుగా మేయర్‌గా కొనసాగుతున్న డాక్టర్ శిరీషను అప్పట్లో మార్చాలని కొంతమంది కార్పొరేటర్లు సూచించారు. అయితే భూమన కరుణాకర్‌రెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి ఆమెకు లెఫ్ట్, రైట్ ఉండి 'డమ్మీ'గానే ఆమెను కొనసాగిస్తూ వచ్చారు.



అన్నా రామచంద్రయ్య యాదవ్, కుమార్తెలు సంధ్య, అనిత

తిరుపతి కార్పొరేషన్ మేయర్‌గా డాక్టర్ శిరీష ఉన్నారు. పేరుకే మేయర్ తప్ప ఆమెకు ఎటువంటి అధికారాలు లేవన్నది అధికార పార్టీ కార్పొరేటర్లకూ తెలిసిందే. పెత్తనమంతా ఒక డిప్యూటీ మేయర్‌దే. ఆయన ఏం చెబితే అలా జరుగుతుంది. ఒకరకంగా ఏకఛత్రాధిపత్యంగా తిరుపతి కార్పొరేషన్ పాలన సాగుతోందంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో అభివృద్ధి నిధులు కొన్ని డివిజన్లకే కేటాయించడం, మరికొన్ని డివిజన్లకు కేటాయించకపోవడంతో సగానికి పైగానే కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నారు. రోడ్లేసి అభివృద్ధి చేశామని అధికార పార్టీ చెప్పుకుంటున్నా భూగర్భడ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండి కంపు కొడుతూనే ఉంది. ప్రధాన రహదారులు సోయగాలొలుకుతుంటే, డివిజన్ల లోపల రోడ్లు గతుకులమయమై గుండె గుభేల్‌మనేలా ఉన్నాయి. గత ఆరు నెలలుగా అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లు అభివృద్ధి నిధుల కేటాయింపు వివక్షను సహించలేక అదును కోసం చూస్తూ ఉన్నారు. ప్రతిపక్షాలతో సన్నిహితంగా ఉంటూ ఉన్నారు. తాజాగా ఇద్దరు వైసిపి కార్పొరేటర్లు 49, 48 డివిజన్లకు సంబంధించి అన్నా సంధ్య యాదవ్, అన్న అనిత యాదవ్ ఇద్దరూ గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. బుధవారం వైసిపి సీనియర్ నేత అన్న రామచంద్రయ్య రాజీనామా చేసినట్లు ప్రకటించారు. దీంతో వైసిపి యాదవ కులసంఘాలు మేయర్ డాక్టర్ శిరీషతో పాటు కార్పొరేటర్లు అన్న రామచంద్రయ్యపై విరుచుకుపడ్డారు. యాదవ కులస్తులకు ఏనాడూ అన్నా రామచంద్రయ్య న్యాయం చేయలేదని మండిపడ్డారు. గురువారం ఇద్దరు వైసిపి కార్పొరేటర్లు పార్టీకి రాజీనామా చేశారు. సగానికి పైగా కార్పొరేటర్లు కార్పొరేషన్ ఎన్నికలకు ముందు టిడిపి, కాంగ్రెస్, జనసేన, ప్రజారాజ్యం పార్టీల నుంచి వచ్చి వైసిపిలో చేరి కార్పొరేటర్ అయినవారే. వీరంతా ప్రస్తుతం తమ వార్డుల్లో అభివృద్ధి పనులకు నిధులను కేటాయించకపోవడంతో ఇతర పార్టీల వైపు ఉన్నట్లు వైసిపి అధిష్టానం సైతం గుర్తించింది. అయితే తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డిలు అసంతృప్తివాదులకు నచ్చజెబుతూ వారి డివిజన్లలోనూ కొన్ని పనులు కేటాయించి బుజ్జగించే పనులు చేస్తూ వచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టిడిపి, జనసేన పార్టీల్లోకి కొంతమంది వెళ్లడానికి ముందే మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది. కొంతమంది ఎన్నికలకు ముందు, మరికొంతమంది ఎన్నికలు అయిన తరువాత 'జంపింగ్' చేసే అవకాశం లేకపోలేదు. ఇదేగనుక జరిగితే మేయర్ పదవికి గండం పడినట్లే. మేయర్ పదవికి పోటీ పడిన అన్నా రామచంద్రయ్య కుమార్తెలు ఆ పదవి దక్కకపోవడంతో ఎన్నికల సమయంలో పార్టీకి రాజీనామా చేశారు. ఏదిఏమైనా సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గెలుపు ఓటములను బట్టి కార్పొరేటర్లు గోడ దూకే అవకాశాలు ఉన్నాయి.

తాయిలాలతో 'రెడీ'



తిరుపతి, చంద్రగిరి, శ్రీకాళహస్తిల్లో పందేరం
కుక్కర్లు, ఫ్యాన్లు, ముక్కుపుడకలు, పట్టు చీరలు
ఇప్పటికే పూర్తయిన 60 శాతం పంపకాలు
గోదాముల్లో 50 కోట్ల అధికార పార్టీ సరంజామా

ప్రజాశక్తి - తిరుపతి

తిరుపతి జిల్లాలో ఎన్నికల వేడి రాజుకుంటున్న వేళ ... ఓటర్లను ప్రలోభాలతో ముంచెత్తేందుకు అభ్యర్థులు రెడీ అయిపోయారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఇప్పటికే కుక్కర్లు ,గోడ గడియారాలు, బట్టలను పెద్ద ఎత్తున పంపిణీ చేసిన అధికార పార్టీ నేతలు తాజాగా ఫ్యాన్లు, రిస్ట్ వాచీలు, స్పీకర్లు పంపిణీ చేసేందుకు సంసిద్ధులు అయ్యారు. ఇక తామేమి తక్కువ కాదంటూ ప్రతిపక్ష అభ్యర్థులూ రంగంలోకి దిగి చీరలు, ముక్కు పుడకలు ఇచ్చేందుకు సిద్ధమని కార్యకర్తలు ప్రచారం హోరెత్తిస్తున్నారు. ఇప్పటికే బూత్ లెవల్ ముఖ్య నాయకుల చేతుల్లో కొత్త ఆండ్రాయిడ్ ఫోన్లు దర్శన మిస్తున్నాయి. ఈ తరుణంలోనే చంద్రగిరి,శ్రీ కాళహస్తి గోదాముల్లో దాదాపు 50 కోట్ల విలువచేసే అధికార పార్టీ సరంజామా పట్టుబడటం తీవ్ర దుమారం లేపుతోంది.

50 కోట్ల విలువ చేసే బహుమతులు సీజ్?

చంద్రగిరి, శ్రీకాళహస్తి నియోజక వర్గ పరిధి లోని పలు గోదాముల్లో అధికార పార్టీకి చెందిన ఇద్దరి ఎమ్మెల్యేల ఎన్నికల తాయిలాలు ఉన్నట్లు గుర్తించిన విపక్ష పార్టీ కార్యకర్తలు అధికారులకి సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదన్న విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ప్రతిపక్ష నేతలు తమ కార్యకర్తలతో కలిసి ఆయా గోడౌన్‌ల వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. దీంతో రెవెన్యూ పోలీస్ అధికారులు పాత ఎయిర్పోర్ట్ సమీపంలో ని గోదాములు తనిఖీచేయగా దాదాపు 50 కోట్ల విలువ చేసే బహుమతులు బహిర్గతం కావడం గమనార్హం.

వీటిలో చేతి గడియారాలు, గొడుగులు, కండువాలు, ఆంప్లిఫైర్‌లు, టీషర్ట్స్, టోపీలు, డమ్మీ ఈవీఎం మిషన్‌లు ఉన్నాయి. అక్కడే దగ్గర్లోనే ఉన్న ఇతర గోడౌన్‌లలో డబ్బుల కట్టలు, కుక్కర్లు, ఫ్యాన్‌లు ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే రేణిగుంటలో రెండో రోజు కొనసాగిన తనిఖీలు జరుగుతుండగా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు హడావిడిగా అక్కడకు చేరుకున్నారు. బిల్లులు ఉన్నాయని చెప్తూ మీడియాను కూడా వాళ్లు అనుమతించలేదు. దీనిపై టీడీపీ నేత పులివర్తి నాని, నరసింహ యాదవ్ మండిపడుతున్నారు. గోడౌన్‌లలో భారీ మొత్తంలో తాయిలాలు దొరికినప్పుడు ఎన్నికల అధికారులు ఏమయ్యారని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. గోడౌన్‌లలో ఎన్నికల బహుమతులను భద్రపరచడం ఎన్నికల నియమావళికి విరుద్ధం కాదా? అని ప్రశ్నిస్తున్నారు. వీటిపై వెంటనే ఎస్పీ, కలెక్టర్ దష్టి సారించాలని, కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు కోరుతున్నా జిల్లా కలెక్టర్, ఎస్పీ లు ఎవరూ అధికారికంగా స్పందించక పోవడం గమనార్హం.

తాయిలాలతో ప్రతిపక్ష అభ్యర్థులూ సిద్ధం!

ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని నిర్ణయించుకున్న ప్రతిపక్ష అభ్యర్థులు సైతం అధికార పార్టీ నేతలకు దీటుగా తాయిలాలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే పలువురు ముఖ్య కార్యకర్తలకు విలువైన బహుమతులు సెల్ ఫోన్లు, ట్యాబ్లను ఇచ్చినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున డబ్బు, పట్టు చీరలు, ముక్కుపుడకలు పంపిణీ చేసేందుకు తమతమ శ్రేణులను సిద్ధం చేసుకోవడం గమనార్హం.



ఓటర్లకు పంచడానికి గోదాముల్లో పెద్దఎత్తున నిల్వ ఉన్న ఎన్నికల తాయిలాలు

మేయర్ పదవిస్తామని ఎంఎల్ఏనే హామీ ఇచ్చారు

కార్పొరేటర్లు అన్నా సంధ్య, అనిత

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

'ఏనాడూ మేయర్ పదవి కోసం ఎవరి ఇంటి గడప మేము తొక్కలేదు.. మా ఇంటికి వచ్చి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి మీకు మేయర్ పదవి ఇస్తాను' అని చెప్పారని 48, 49 డివిజన్ల కార్పొరేటర్లు అన్నా అనిత, అన్నా సంధ్యా యాదవ్ అన్నారు. ఇదేమి తెలియని వైసీపీ పార్టీలో కొందరు నోటికొచ్చినట్లు విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో వైసీపీ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తమ తండ్రి అన్నా రామచంద్రయ్యను ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం పట్ల తీవ్ర మనస్తాపం చెంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసామన్నారు. అన్నా రామచంద్రయ్య మాట్లాడుతూ తనపై పీడీ యాక్ట్ పెడితే అన్న రామకష్ణ చంద్రబాబు వద్దకు వెళ్లి మాట్లాడడంతో పీడీ యాక్ట్ ఎత్తివేసారని, ఎమ్మెల్యే భూమన ఇందులో చేసిందేమీ లేదన్నారు. తన బిడ్డకు మేయర్ పదవి ఇస్తానని ఎమ్మెల్యే భూమన తన ఇంటికి వచ్చి హామీ ఇచ్చారన్నారు. ఆ వాగ్దానం చేసిన సమయంలో పట్టణ అధ్యక్షులు పాలగిరి ప్రతాపరెడ్డి, సిద్ధారెడ్డి కూడా ఉన్నారన్నారు. వారు మీడియా ముఖంగా వచ్చి వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మూడో వార్డు వైసిపి కౌన్సిలర్ టిడిపిలోకి జంపు

ప్రజాశక్తి- వెంకటగిరి

వెంకటగిరి పట్టణం మూడో వార్డులో ఎన్నికల ప్రచారం కొనసాగించిన మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకష్ణ, ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ సమక్షంలో వెంకటగిరి పట్టణం మూడో వార్డు కౌన్సిలర్ పొట్టేలు ప్రభావతి, అనుచరులు 100 కుటుంబాలు తెదేపా కండువా కప్పుకున్నారు.



ప్రశాంతంగా ఎన్నికలు జరపడమే కర్తవ్యం : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి



జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా చేయడమే పోలీసుల ప్రధాన కర్తవ్యం అని ఎస్‌పి కష్ణకాంత్ పటేల్ తెలిపారు. జిల్లా పోలీసు అధికారులతో గురువారం స్థానిక సావేరి అతిథి గహంలో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా హింసకు తావు లేకుండా ముందస్తుగా ట్రబుల్ మాంగర్లు, పాత నేరస్తులు, అనుమానితులను పై నిఘా పెట్టి ఎన్నికల ప్రశాంతం గా జరిగేటట్లు విధులు నిర్వహించలన్నారు. ఏదైనా అక్రమ మద్యం, డబ్బు, ఇతరత్రా వస్తువులను సీజ్ చేసేటప్పుడు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల విధులలో పోలీసుల అలసత్వం ఎక్కడ ఉండరాదు అని అన్నారు. ఎస్ఐలు, సిఐలు ప్రతి సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ ను క్షేత్రస్థాయిలో స్వయంగా ఆయా గ్రామాల కు వెళ్లి వారితో మీటింగ్ పెట్టి ఎన్నికలు సజావుగా జరిగేటట్లు చూడాలన్నారు. ఎన్నికలకు సంబంధించి పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులు అన్నిటిని స్వీకరించాలి. వాటిపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ దేవరాజ్ మనీష్ పాటిల్, అదనపు ఎస్పీలు వెంకట్రావు, కులశేఖర్, రాజేంద్ర, విమల కుమారి, శివరామిరెడ్డి, ఎస్బి డిఎస్పి భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నోడల్ అధికారులు ఎన్నికల విధులను నిర్దేశిత గడువు లోపు వారి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సిఇఒ కార్యాలయానికి పంపాల్సిన రోజువారీ, వారాంతపు నివేదిక రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. త్వరలో జిల్లాకు ఎన్నికల పరిశీలకులు వస్తారని, ఆ రోజు నివేదికను పరిశీలిస్తారన్నారు. ఈ సమావేశంలో ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పవన్ పాల్గొన్నారు.

2న శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 9న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని ఏప్రిల్ 2వ తేదీ మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 2న ఉదయం 6 నుండి 11 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారు. శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

ముక్కంటి సేవలో దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం దేవదాయశాఖ ముఖ్య కార్యదర్శి కరికాల వలవన్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు దక్షిణగోపురం వద్ద స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఐసిఐలో ప్రపంచస్థాయి బోధన


చల్లేశ్వరరావు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి ఇండియన్ కల్నరీ ఇన్‌స్టిట్యూట్‌లో కొత్త కోర్సులను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆ ఇన్‌స్టిట్యూట్ ప్లేస్మెంట్ అధికారి చల్లేశ్వరరావు తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లేశ్వరరావు మాట్లాడుతూ ఇండియన్ కల్నరీ ఇన్‌స్టిట్యూట్ లో ప్రపంచస్థాయి ఉత్తమ బోధన చేస్తున్నామన్నారు. ఇక్కడ చదివిన వారికి విద్యను అభ్యసిస్తున్న సమయంలోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. తెలుగు విద్యార్థులకు రానున్న విద్యా సంవత్సరంలో బిఎస్సి హోటల్ మేనేజ్మెంట్ (మూడేళ్లు), దివ్య కల్నరి ఆర్ట్స్ (మూడేళ్లు), రెండేళ్ల ఎంబీఏ కల్నరి ఆర్ట్స్ కోర్సులను ప్రవేశపెడుతున్నామన్నారు. మారుతున్న కాలానుగుణంగా ఆహారపు అలవాట్లను పాటిస్తున్న వారికోసం ఆహారంపై పరిశోధనలు మొదలుపెట్టామన్నారు. కల్నరి ఇన్స్ స్టిట్యూట్ లో నేషనల్ ఎంట్రెన్స్ టెస్ట్ లేకుండానే అడ్మిషన్లు చేసుకుంటున్నామన్నారు. ఇక్కడ చేరే వారికి నేషనల్ స్కాలర్షిప్ కూడా అందుబాటులో ఉందన్నారు. ఔత్సాహిక అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ స్టేషన్ ఎదుట రైతు నిరసన

ప్రజాశక్తి -ఏర్పేడు



కనీసం రోజుకి నాలుగు గంటలు కూడా కరెంట్ వదలక పోవడంతో తాను ఎంతో ఇబ్బంది పడుతున్నానని, పంటలు ఎండిపోతున్నాయని చాలాసార్లు ఫోన్ చేస్తున్నా, ఏఈకి, డిఇ పట్టించుకోలేదని రైతు గాలి గుణశేఖర్‌నాయుడు నిరసనకు దిగారు. మండుటెండలో సబ్‌స్టేషన్ ఎదుట న్యాయం కోసం నిరసన తెలిపారు. నెలకు లక్ష రూపాయలు పైగా కరెంట్ బిల్లు చెల్లిస్తున్నానని తెలిపారు. ఎఇ వాసుదేవయ్య, సర్పంచి స్పందించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

వికలాంగులకు శ్రీసిటీ సాయం

రూ. 15 లక్షల విలువైన పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి -వరదయ్యపాలెం

శ్రీసిటీలోని గహోపకరణాల తయారీ పరిశ్రమ హామిల్టన్ ప్రైవేట్ లిమిటెడ్, తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) లో భాగంగా, శ్రీసిటీ పరిసర ప్రాంతాలలోని దివ్యాంగులకు భారీ సాయం అందించింది. రూ. 15 లక్షల విలువైన వీల్ ఛైర్లు, ట్రై సైకిళ్ళు, వినికిడి యంత్రాలు, ఊత కర్రలు, ఇంకా దివ్యాంగులకు అవసరమైన పలు పరికరాలను పంపిణీ చేసింది. దీని ద్వారా 305 మందికి లబ్ధి చేకూరింది. గురువారం కంపెనీ ఆవరణలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో హామిల్టన్ జనరల్ మేనేజర్ జయంత, ఇతర అధికారులు రాజేష్ గాంధీ, ప్రసన్న, డానెలి వాజ్, లారెన్స్, శ్రీసిటీ ప్రతినిధులు రమేష్ కుమార్, వై.రమేష్, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో హామిల్టన్ సీఎస్సార్ చర్యలను అభినందించారు. శ్రీసిటీ ఫౌండేషన్, వసంతం ఫెడరేషన్ సంయుక్తంగా నిర్వహించిన సర్వే ద్వారా తొండూరు, శ్రీహరికోట కాలనీ, మల్లవారిపాలెం వెస్ట్, చిగురుపాలెం, సత్యవేడుతో సహా శ్రీసిటీ పరిసర గ్రామాలలోని లబ్ధిదారులను గుర్తించారు.



గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)



రాష్ట్రంలో నేడు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, యువత ఉపాధి అవకాశాలు లేకుండా వ్యసనాలకు బానిసై తప్పుదోవ పడుతున్నారని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి తెలుగు మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలో స్థానిక మహిళలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో మహిళల రక్షణ, ఉపాధి కల్పన అనే రెండు అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నిర్ణయించుకున్నానన్నారు. మహిళలుగా మన రక్షణ చూసుకుంటూనే మన బిడ్డల కోసం మంచి నిర్ణయం తీసుకోవాలని, రానున్న ఎన్నికల్లో ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గ ఎమ్మెల్యే భూకబ్జాలు, అటవీ సంపదను దోచుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రామాంజేరి మహేశ్వరి, నాయకులు ఈశ్వరయ్య, గోపీనాథ్, సురేష్ పాల్గొన్నారు.

30న శ్రీకాళహస్తిలో ప్రజాగళం సభ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తిలో ఈ నెల 30వ తేదీ శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగళం సభ విజయవంతానికి సహకరించాలని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కూటమి అభ్యర్థిగా ప్రకటించిన తరువాత మొట్టమొదటగా గురువారం జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటాను వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని వినుత, ఆమె భర్త చంద్రబాబు, జనసైనికులు సన్మానించారు. చంద్రబాబునాయుడు సభకు కేవలం ఒకరోజు మాత్రమే వ్యవధి ఉన్నందున జనసమీకరణకు సహకరించాలని వినుతకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహయాదవ్. ఆ పార్టీ నేతలు విజయకుమార్, కాసరం రమేష్‌బీ వెంకటాచలం, వెంకటసుబ్బారెడ్డి, లక్కమనేని మధు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణం గోపాలవనంలో గల జనసేన కార్యాలయం వద్ద గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన తండ్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి మూడున్నర దశాబ్దాల పాటు శ్రీకాళహస్తి ప్రజలకు సేవలు అందించారన్నారు. అభివద్ధిలో శ్రీకాళహస్తిని అగ్రగామిగా నిలపారన్నారు. తనను ఎమ్మెల్యేగా చూడాలని తన తండ్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి ఎంతో తపన పడేవారన్నారు. ఇదే ఆయన చివరి కోరిక అన్నారు. అయితే దురదష్టవశాత్తు తన తండ్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి చివరి కోరిక నెరవేరకుండానే తుదిశ్వాస విడిచారన్నారు. ఇది చాలా బాధాకరమన్నారు. అభివద్ధి ప్రదాత అయిన తన తండ్రి చివరి కోరికను నెరవేర్చడానికి తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇక రాష్ట్రం అభివద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని చేయాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

'పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు సిద్ధం చేయండి'

ప్రజాశక్తి-దొరవారిసత్రం: పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తహశీల్దార్ బీబీఆర్‌సీహెచ్ ప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఆయన ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కేంద్రాల వద్ద కావలసిన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరాజు, బిఎల్‌వో, సెక్టార్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులు హాజరయ్యారు.

పుత్తూరు డీఎస్పీకి అరుదైన పురస్కారం


డీఎస్పీ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్: పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసరావుకు అరుదైన పురస్కారం లభించింది. 2022లో గుంటూరు ఇంటెలిజెన్స్ విభాగంలో బాధ్యతాయుతమైన విధిని నిర్వర్తించిన అధికారుల జాబితాలో ఆయన పేరును పొందుపరిచారు. గౌరవ పురస్కారానికి ఆయనను ఎంపిక చేశారు. ఈ విషయంగా గురువారం డీఎస్పీ మాట్లాడుతూ తన సేవలందించి ప్రోత్సాహం అందించడం సంతోషంగా ఉందన్నారు. ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గూడూరుటౌన్: పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం తాటిపర్తి ప్రభాకర్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, అనాధలకు అన్నదానం చేశారు. భగత్ సేవా సంస్థ సభ్యులు చంద్రశేఖర్, శ్రీనివాసులు, నిరంజన్ రెడ్డి, శ్రావణ్‌కుమార్ రెడ్డి, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, కుమార్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ రెడ్డికి సన్మానం


ఆనంద్‌రెడ్డిని సన్మానిస్తున్న డీఈవో, అపుస్మా నాయకులు

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతి ఉపవిద్యాశాఖ అధికారి ఎం.ఆనంద్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా అపుస్మా నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ ఆధ్వర్యంలో జ్ఞాపికను అందచేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అపుస్మా రాయలసీమ జోన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.రవీంద్రరెడ్డి, ఓబుల వెంకటరమణ రెడ్డి, రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణ

- అనధికారికంగా దుకాణం ఏర్పాటు
- స్పందించిన అధికారులు
- తక్షణమే తొలగిస్తామని వెల్లడి



ప్రజాశక్తి-కోట: కోట పంచాయతీ కేంద్రంలో ఓ వ్యాపారస్తుడు ఏకంగా ప్రభుత్వ స్థలాని ఆక్రమించి దుకాణాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక గోపాల్‌రెడ్డి విగ్రహం సమీపంలో శ్రీకోటమ్మ గుడికి వెళ్లే రోడ్డుకు ఎడమవైపున ఆర్బి చెట్టును ఆదారం చేసుకొని దుకాణాన్ని ఏర్పాటు చేశారు. ఒక వైపు పట్టణంలో దురాక్రమణలకు గురైన ప్రభుత్వ స్థలాల్లో అధికారులు తిరిగి ఆక్రమణలు తొలగిస్తున్నారు. తాజాగా ఓ వ్యాపారస్తుడు అక్రమ దుకాణం ఏర్పాటు చేయడంతో అధికారులు, స్థానికులు ఆశ్చర్యపోయారు. ఆక్రమణలు తొలగిస్తుండగే కొత్తగా మరో దుకాణం ఏర్పాటు చేయడం ఎంటని స్థానికులు మండిపడుతున్నారు.

> **అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తాం..**
> అక్రమంగా ప్రభుత్వ స్థలంలో దుకాణాన్ని ఏర్పాటు చేసిన వారితో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకుంటాం. అక్కడ నుంచి ఆక్రమణలు తొలగిస్తాం..
> **శ్రీనివాసులు, ఈవోపీఆర్‌డీ**

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి: తహశీల్దార్

ప్రజాశక్తి-బాలాయపల్లి: వేసవి దృష్ట్యా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేకమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని తహశీల్దార్ పుల్లారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తాగునీటి సమస్యపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్యపై ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో అరుణ మాట్లాడుతూ వలంటీర్లు ప్రచారాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

నారాయణవనంలో దొంగల భయం

- కలవరపెడుతున్న వరుస చోరీలు
- రాత్రైతే కునుకు ఉండట్లేదంటున్న స్థానికులు
- పోలీసుల గస్తీ పెంచాలని వేడుకోలు



ప్రజాశక్తి-నారాయణవనం: వరుస దొంగతనాలు, గుర్తు తెలియని వ్యక్తుల సంచారంతో నారాయణవనం వాసులకు కంటిమీద కునుకు కరువైంది. గత కొంత కాలంగా రాత్రిపూటల్లో, ఒంటరిగా ఉంటున్న వారి ఇళ్లనే టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులకు వరుస ఫిర్యాలు అందుతున్నా చర్యలు లేకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వేసవి కావడంతో ఇళ్లలో ఉక్కపోతకు ఆరుబయట, మేడలమీద ఉంటున్న సమయంలో దుండగులు ఇళ్లలోకి చొరబడి విలువైన వస్తువులు అపహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సోమవారం రాత్రి నారాయణవనం జంక్షన్ వద్ద మీనాక్షి అనే మహిళ ఇంట్లోకి గుర్తు తెలియని యువకులు కార్లోవచ్చి, డబ్బు, వెండి కవచాలు దోచుకెళ్లారు. ఇప్పటికే ఈ సంఘటనపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పగలంతా గస్తీ ఉంటూ రాత్రిల్లో టార్గెట్ పెట్టి ఇళ్లలోకి చొరబడుతున్నట్లు తెలుస్తోంది. దొంగతనాలపై పోలీసులకు పూర్తి స్థాయి సమాచారం ఉన్నా అప్రమత్తం కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. రాత్రిల్లో నామమాత్రంగా గస్తీలు చేపడుతున్నారని పలువురు వాపోతున్నారు.

> **గస్తీ పటిష్టం చేస్తాం..**
> నారాయణవనం మండలంలో జరుగుతున్న దొంగతనాలపై నిఘా ఉంచాం. రాత్రిల్లో గస్తీ మరింత పటిష్టం చేస్తాం. ప్రత్యేకంగా రౌండ్స్ వేస్తూ దొంగతనాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.
> **లక్ష్మీనారాయణ, ఎస్ఐ, నారాయణవనం**

బీజేపీతో వైసీపీ అనైతిక పొత్తు: అబ్దుల్ రహీం


సమావేశంలో మాట్లాడుతున్న మైనారిటీ నాయకులు

ప్రజాశక్తి-గూడూరుటౌన్: వైసీపీ ఐదేళ్లుగా బీజేపీతో అనైతిక పొత్తులో ఉందని టీడీపీ మైనారిటీ విభాగం నాయకులు అబ్దుల్ రహీం పేర్కొన్నారు. గురువారం ఆయన టీడీపీల కార్యాలయంలో మైనారిటీ విభాగం నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసీపీ నాయకులు తాము బిజెపితో పొత్తు పెట్టుకున్న విషయాన్ని తప్పు పడుతూ ముస్లిం వర్గాల ప్రజలను మభ్యపెడుతూ వ్యాఖ్యానిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మాత్రమే టీడీపీ ఎన్డీఏ కూటమిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జహంగీర్, ఆలీ హుస్సేన్, నాజర్, ఔరంగ్ బాషా, మోబిన్ పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని తిమ్మినాయుడుపాలెం సమీపంలో 6 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకొని ఒక స్మగ్లర్‌ను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ సురేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన వివరాలను వెల్లడించారు. బుధవారం తిమ్మినాయుడుపాలెం అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టగా గురువారం ఉదయాన్నే బయోట్రిమ్ వద్ద లగేజీ వాహనంలో ఎర్రచందనం లోడ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. దాడి చేసి లగేజీ వాహనం, బైక్‌ను సీజ్ చేశామన్నారు. అక్కడే 6 దుంగలు స్వాధీనం చేసుకొని తిమ్మినాయుడుపాలెంకు చెందిన పవన్(23)ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ఓటు వినియోగించుకోండి.. ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి





- ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది
- చంద్రగిరిలో భారీ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్ డాక్టర్ లక్ష్మీ శ

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ప్రతి పౌరుడూ ఓటు హక్కును తప్పక వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ లక్ష్మీ శ అన్నారు. గురువారం 166-చంద్రగిరి శాసనసభ నియోజకవర్గంలోని చంద్రగిరి పట్టణంలోని ప్రత్యంగిరా అమ్మవారి ఆలయం నుండి చంద్రగిరి కోట వరకు ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ నందు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సంబంధిత చంద్రగిరి ఈఆర్ఓ నిషాంత్ రెడ్డి, నియోజకవర్గ తహశీల్దార్‌లు, ఎంపిడిఓలు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బిఎల్వోలు, పంచాయితీ సెక్రటరీలు తదితర అధికారులు, ప్రజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ర్యాలీ నందు పాల్గొని ఎన్నికల పర్వం.. దేశ గర్వం అని, ఐ ఓట్ ఫర్ ష్యూర్, ఓటు హక్కును వినియోగించుకుందాం.. ప్రజా స్వామ్యాన్ని గెలిపిద్దాం అని పలు నినాదాలు చేస్తూ, అందరితో పలికిస్తూ ఉత్తేజపరిచారు. 18ఏళ్లు నిండిన ప్రతి యువత ఓటరుగా తప్పక నమోదు చేసుకావాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ 612 ఏర్పాటు చేసి క్యాంపస్ అంబాసడర్‌లను ఏర్పాటు చేసి యువతను మోటివేట్ చేసి అర్హత కల వారిని ఓటరుగా నమోదు చేయించి వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చైతన్య పరుస్తున్నామని తెలిపారు. ఎన్నికల పండుగలో మే13న ప్రతి ఒక ఓటరు పాల్గొని ప్రజాస్వామ్యాన్ని గెలిపించాలని కోరారు. తిరుపతి కొత్త జిల్లాలో మొట్ట మొదటి సారిగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలు 2024 అని ఇందులో ఓటర్ టర్న్ ఔట్ పెంచేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఈ ఎన్నికల్లో 75శాతం పైన పోలింగ్ లక్ష్యంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

'అవగాహనతో ఓటు వినియోగించుకోండి'

ప్రజాశక్తి-వాకాడు: ప్రతి పౌరుడూ అవగాహనతో ఓటు వినియోగించుకోవాలని తహశీల్దార్ నరసింహరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోపీనాథ్, ఎంఈవో నరసింహులి, ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ సెల్ అధ్యక్షులుగా రహంతుల్లా

ప్రజాశక్తి-నాయుడుపేట: వైసీపీ నాయుడుపేట మైనారిటీ సెల్ అధ్యక్షులుగా షేక్ రహంతుల్లా నియమితులైయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఆయన సూళూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్ యాదవ్, మల్లికార్జున్ రెడ్డి, నాగిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చంద్రారెడ్డి, రాహుల్, భాస్కర్ రెడ్డి, సాధు మోహన్, అనుదీప్ పాల్గొన్నారు.

కలిసి పనిచేద్దాం: విజయశ్రీ

ప్రజాశక్తి-దొరవారిసత్రం: సూళూరుపేటలో టీడీపీ విజయానికి కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి నెలవల విజయశ్రీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో టీడీపీ కార్యాలయాన్ని మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యంతో కలిసి ప్రారంభించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సి ఉందన్నారు. నాయకులు శ్రీనివాసులు, కాళయ్య, వెంకటాచలం, చంద్రయ్య, శీనయ్య, పలువురు కార్యకర్తలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు నాయుడు, జకరయ్య, శ్రీహరి రెడ్డి, రత్నయ్య, విజయ్, ప్రమీల, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-గూడూరుటౌన్: గూడూరు పట్టణానికి చెందిన పలువురు నాయకులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్‌కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సమాజంలో రోవర్లు, రేంజర్ల పాత్ర కీలకం


ప్రశంసా పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమాజంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి చెందిన రోవర్లు, రేంజర్ల చాలా కీలకమనీ, ఆసక్తి గల వారు సంస్థలో చేరాలని జిల్లా రోవర్లు కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు అన్నారు. డిగ్రీ విద్యార్థులు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలో చేరి ఉత్తమ పౌరులుగా మారాలనన్నారు. శ్రీకాళహస్తిలోని ఎస్వీయే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణతో పాటు సేవభావం పెంపొందించడానికి స్కౌట్స్ అండ్ గైడ్స్ చాలా దోహదపడుతుందన్నారు. సేవా కార్యక్రమాలలో పాల్గొనేందుకు విద్యార్థులు ముందుకు రావాలని ప్రిన్సిపాల్ కోరారు. అనంతరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సేవలందించిన రోవర్లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రాజేంద్రుడు, లీడర్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం


జెసిబితో పైపులైను పనులు చేపడుతున్న అధికారులు

ప్రజాశక్తి-బాలాయపల్లి: మండలంలోని గోట్టికాడు గ్రామంలో నేల రోజులగా ఉన్న తాగునీటి సమస్యను మండల విస్తరణాధికారి శ్రీనివాసులు గురువారం పరిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటికి సంబంధించిన పైపులేన్ గత నెలరోజుల క్రితం పగిలిపోయింది. గ్రామంలో తాగునీటికి అల్లాడుతున్నామని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకు రావడంతో జెసిబి తీసుకొచ్చి పైపులైను మరమ్మతులు చేయడం జరిగిందని చెప్పారు. సచివాలయం పరిధిలో ఏఏ గ్రామాలు ఉన్నాయో ఆ గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే వెంటనే మండల పరిషత్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సచివాలయం సిబ్బందికి ఆదేశించారు.

పుంగనూరులో తెలంగాణ సైబర్ పోలీసుల సోదాలు

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరులో ఆన్లైన్ వ్యాపారం అంటూ మోసాలకు పాల్పడుతున్న కార్యాలయాలు అనేకం ఉన్నాయి. డిజిటల్ వ్యాపారంలో లక్షలు పెట్టుబడి పెట్టి స్కాములు జరుగుతున్న పుంగనూరు పోలీసులకు మాత్రం ఇవేవీ పట్టిపట్టనట్లు ఉన్నారు. ఇందుకు ఉదాహరణే తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు గురువారం పుంగనూరులో సోదాలు నిర్వహించారు. గతంలో కూడా పుంగనూరులో ఆన్‌లైన్ వ్యాపారాల ద్వారా కోటి రూపాయలు పోగొట్టుకున్నట్లు హైదరాబాదు వాసి సైబర్ పోలీసులకు కేసు పెట్టారు. అప్పట్లో ఈ సంఘటనపై లద్దిగం గ్రామానికి చెందిన చరణ్ అను వ్యక్తిని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ సంఘటన జరిగిన కొన్ని నెలల్లోని హైదరాబాదుకు చెందిన మరొకరు మోసపోవడం సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో వారు పుంగనూరులో రహస్యంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కడప లాడ్జీ పక్క వీధిలో ఓ ప్రైవేట్ నర్సింగ్ హోమ్ ముందు ఆన్లైన్ ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకుడిగా మురళి అనే వ్యక్తి ఉన్నాడు. ఇతను తక్కువ పెట్టుబడితో అధిక లాభం ఇస్తామంటూ ఆన్లైన్లో మోసాలకు పాల్పడినట్లు తెలుస్తుంది. వీరి ట్రేడింగ్ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారికి అసలు కూడా చేరకపోవడంతో మోసపోయామని గుర్తించి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించినట్లు తెలుస్తుంది. ఈ సంఘటనపై పుంగనూరులో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు వారి కార్యాలయాలలో రహస్యంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ విషయమై సిఐ రాఘవరెడ్డిని వివరణ కోరగా సైబర్ క్రైమ్ కింద పుంగనూరులో ట్రేడింగ్ కంపెనీ పై కేసు నమోదు అయిందని వివరాలు తెలీదని చెప్పారు. అయితే సైబర్ క్రైమ్ ఎస్సై ఈ కేసు విషయమై వివరణ కోరగా వివరాలు చెప్పేందుకు వీలుపడదని సున్నితంగా తిరస్కరించారు. సైబర్ క్రైమ్ నేరాలలో కేసు నమోదైన అక్యూజుడ్ నుండి లబ్ధి పొంది కేసును నీరు కార్చే సందర్భాలు కూడా లేకపోలేదని పోలీస్ స్టేషనులో వినబడిసిన గుసగుసలు ఇవి. దీనిని బట్టి చూస్తే కేసు నమోదు అవుతుందా..? ఆమ్యామ్యాలతో మేనేజ్ చేసుకుంటారా అనే పలు రకాల అనుమానాలకు తావిస్తున్నాయి. సైబర్ కేసులు బలహీన పడితే మాత్రం తిరిగి ఇలాంటి నేరాలు పునరావృతం అవుతుంటాయి.

రోడ్‌షో విజయవంతమైంది: భాను



ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: చంద్రబాబు నాయుడు తలపెట్టిన ప్రజాగళం రోడ్ షో విజయవంతం కావడానికి కృషి చేసిన శ్రేణులకు, తరలివచ్చిన ప్రజలకు టీడీపీ నగరి అభ్యర్థి గాలి భాను కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ విశేష సంఖ్యలో ప్రజలు హాజరై టీడీపీ మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు.

విశ్రాంతి ఉద్యోగులు సమాజ సేవాకు కృషి చేయాలి: భూమన్



సన్మానిస్తున్న సంఘు సభ్యులు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: విశ్రాంతి ఉద్యోగులు సమాజ సేవకు కృషి చేయాలి అని భూమన్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక విశ్రాంతి ఉద్యోగుల సంఘం భవనంలో గురువారం సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు భాస్కర్ రాజు మాట్లాడుతూ సమాజ సేవ కార్యక్రమాలలో, సాహిత్య వేదికల పైన విశ్రాంత ఉద్యోగులు సంఘం చేసే అనేక సత్కార్యాలుకు చేయూత నిచ్చిన డైరెక్టర్ ఐకాన్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై శోభరాజ్ ఎంతో అభినందనీయులు అన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం, సంస్కార ఫౌండేషన్ తిరుపతి ప్రతినిధులు రాకేష్‌కుమార్, శ్రీనివాసమూర్తి, మహిళా సభ్యులు శోభరాజ్ ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కృపావరమ్మ, యుగంధర్‌రాజు, రవిశంకర్, కుప్పయ్య, రామలింగం, బాలసుబ్రమణ్యం, మునికృష్ణయ్య, మురళీ తదితరులు పాల్గొన్నారు.

అభినయ్‌ని గెలిపించండి: భూమన

ప్రజాశక్తి-తిరుపతిసిటీ: తిరుపతి ఎమ్మెల్యేగా భూమన అభినయ్‌రెడ్డిని గెలిపించాలని తిరుపతి ఎమ్మెల్యే, టీడీపీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కోరారు. గురువారం 36, 37 డివిజన్‌లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసీపీ ప్రవేశ పెట్టి అమలు చేసిన పథకాలను తిరిగి చేపట్టబోయే అభివృద్ధిని వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, నాయకులు ప్రతాప్ రెడ్డి, సిద్ధారెడ్డి, గోపీ యాదవ్, బాబు, గీతా, వెంకటేశ్వర్లు, మునిరామి రెడ్డి, శ్యామల, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతిని అభివృద్ధి చేస్తా.. : ఆరణి

ప్రజాశక్తి-తిరుపతిసిటీ: తిరుపతిని అభివృద్ధి చేస్తా.. ప్రజలంతా ఆశీర్వదించాలని జనసేన పార్టీ అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఓటర్లను అభ్యర్థించారు. గురువారం జీవకోన డివిజన్‌లోని విశ్వం స్కూల్, క్రాంతి నగర్, జీవలింగేశ్వర్ స్వామి ఏరియా, శివ జ్యోతి నగర్, సత్యనారయణ పురం సర్కిల్‌లలో ఇంటింటి ప్రచారం చేశారు. దోశలు వేసే ఓ పెద్దమ్మ నుంచి పిండి తీసుకుని స్వయంగా దోశ వేశారు. శివ జ్యోతి నగర్‌లో బట్టలను ఇస్త్రీ చేశారు. పారిశుధ్య కార్మికులతో ముచ్చటించారు. కార్యక్రమంలో డాక్టర్ హరిప్రసాద్, చిన్ని, పవన్, భాను, తులసి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



నిబంధనలకు లోబడే పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కోట: వలంటీర్లు ఎన్నికల నిబంధ నలకు లోబడే పింఛన్‌లు పంపిణీ చేయాల్సి ఉంటుందని ఎంపీడీవో శంకరయ్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1న పింఛన్‌లు లబ్ధిదారులకు అందజేయడంలో వలంటీర్లు నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి ప్రలోభా లకు పాల్పడకూడదని హెచ్చరించారు.

నేటి నుంచి తైక్వాండో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పూర్తయిన విద్యార్థులకు తిరుపతి శ్రీదేవి కాంప్లెక్స్‌లోని తైక్వాండో ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ శిబిరం అందిస్తామని డైరెక్టర్ పి.గీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 29న నుంచి ఏప్రిల్ నెలాఖరి వరకు ప్రతిరోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఒలంపిక్స్ గుర్తింపు పొందిన తైక్వాండో క్రీడల్లో రాణించడం ద్వారా ఆరోగ్యానికి చక్కటి వ్యాయామంతో పాటు ఆత్మరక్షణ విద్య లభిస్తుందని తెలిపారు. సెలవుల నేపథ్యంలో విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు అడ్వైజర్ మాస్టర్ డాక్టర్ గోపి నాయుడు, కోచ్ భవిష్యను సంప్రదించాలన్నారు. 9573144231, 8121771968, 7013591635 నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

గౌడ సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా వెంకటేష్

ప్రజాశక్తి-బాలాయపల్లి: వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ గౌడ సంఘం అధ్యక్షులుగా వెంకటేష్ గౌడని నియమిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. గురువారం ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రకటించారు. వెంకటేష్‌గౌడకి పలువురు అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందని వెంకటేష్ అన్నారు. శ్రీహరి, మురళిగౌడ్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ స్టార్ ట్రైలర్ విడుదల



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: పరుశురాం దర్శకత్వంలో రూపొందించిన మై ఫ్యామిలీ స్టార్ ట్రైలర్‌ను ప్రముఖ యువ హీరో విజయ్ దేవరకొండ గురువారం రాత్రి తిరుపతిలో విడుదల చేశారు. ట్రైలర్ విడుదలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న హీరో విజయ్ దేవరకొండకు అభిమానులు భారీ ఎత్తున స్వాగతం పలికారు. రేణిగుంట నుంచి తిరుపతి పిజిఆర్ సినిమా థియేటర్ వరకు అభిమానుల భారీ బైక్ ర్యాలీతో ఊరేగింపుగా తిరుపతికి చేరుకున్నారు. పిజిఆర్ సినిమా థియేటర్లో ట్రైలర్‌ను విడుదల చేసిన విజయ్ దేవరకొండ అభిమానులను ఉద్దేశించి మాట్లాడుతూ తిరుమల శ్రీవారి దర్శనార్థం అనేకసార్లు తిరుపతికి వచ్చిన తాను, మొట్టమొదటిసారిగా సినిమా ఫంక్షన్‌కు వచ్చానన్నారు. గురువారం ఉదయం హైదరాబాదులో ట్రైలర్ విడుదల చేసి నేరుగా తిరుపతికి చేరుకొని శ్రీవారి పాదాల చెంత దీని విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ ప్రజల అభిమానులు చూసి మనసు ఉప్పొంగుతుందన్నారు. ఇప్పటివరకు గీతాగోవిందం యాక్షన్ దగ్గర చిత్రాలు చేశానని వీటిని అన్నిటినీ కలుపుకొని ఫ్యామిలీ ఎంటర్టైనర్‌తోమై ఫ్యామిలీ స్టార్ చిత్రాన్ని రూపొందించమన్నారు. ప్రతి ఒక్కరు దీన్ని ఆదరించాలని కుటుంబ సమేతంగా ఈ చిత్రాన్ని వీక్షించాలని పిలుపునిచ్చారు. చిత్ర విజయవంతం సందర్భంగా మళ్లీ తిరుపతిలో కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఆ నమ్మకం తనకుందన్నారు. ప్రేక్షకులు, అభిమానులు ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. అనంతరం అభిమానులతో కలిసి సెల్ఫీ దిగారు. కార్యక్రమంలో నిర్మాత దిల్ రాజా, డిస్ట్రిబ్యూటర్, పిజిఆర్ సినిమా థియేటర్ అధినేత పాండ్రవేటి అభిషేక రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం, ఉపాధి కల్పిస్తాం..: వినీల్

ప్రజాశక్తి-రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి యువతకు ఉద్యోగం, ఉపాధి కల్పిస్తామని తన తండ్రి పులివర్తి నానికి ఒక అవకాశం ఇచ్చి గెలిపించాలని పులివర్తి వినీల్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గురువారం చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లి, బుచ్చినాయుడుపల్లి పంచాయతీల్లో పర్యటించారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు.



జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శిగా ఆకేపాటి సుభాషిణి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పిఎసి) కార్యదర్శిగా ఆకేపాటి సుభాషిణిని నియమిస్తూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియామక పత్రాలను గురువారం ఆమెకు స్వయంగా అందించారు. జరుగుతున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి బాటలు వేస్తూ పార్టీని గ్రామస్థాయిలో నుంచి బూత్ లెవెల్‌లో సమన్వయ పరచుకుని పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఆమెకు సూచించారు.